ప్రజాశక్తి
సోమవారం 24 మార్చి 2025
8 పేజీలు


విశాఖపట్నం


అనకాపల్లి

పోరాటాలతోనే ఉక్కుకు రక్షణ

- కాంట్రాక్టు కార్మికుల జోలికొస్తే ఊరుకునేది లేదు
- 'ఉపాధి రక్షణ యాత్ర'లో సిహెచ్.నర్సింగరావు, లోకనాథం, జగ్గునాయుడు తదితరులు


పాదయాత్ర చేస్తున్న ఉక్కు కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి - గాజువాక : పోరాటాలతోనే విశాఖ ఉక్కును రక్షించుకోగలమని పలువురు వక్తలు అన్నారు. కాంట్రాక్టు కార్మికులను తొలగించాలని చూస్తే ఉక్కు యాజమాన్యం తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఉక్కు నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని, స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఆదివారం ఉదయం 'ఉపాధి రక్షణ యాత్ర' జరిగింది. కొత్త గాజువాక నుంచి కూర్మన్నపాలెం జంక్షన్ వరకు సాగిన ఈ పాదయాత్రలో భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. వారికి ప్రజల నుంచి విశేష మద్దతు లభించింది. ఈ పాదయాత్ర కొత్త గాజువాక, పాత గాజువాక, ఆర్‌కె హాస్పిటల్ జంక్షన్, 100 అడుగుల రోడ్డు జంక్షన్, శ్రీనగర్ జంక్షన్, మిగతా 2లో..

ఐపిఎల్ పోరుకు సర్వం సిద్ధం

- నేడు ఢిల్లీ క్యాపిటల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- అధునాతన హంగులతో ఎసిఎ - విడిసిఎ మైదానం ముస్తాబు


మిగతా 2లో..

భగత్‌సింగ్‌కు ఘననివాళి

మిగతా 6లో..

మొదటి పేజీ తరువాయి..



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

పోరాటాలతోనే ఉక్కుకు రక్షణ

వడ్లపూడి జంక్షన్ మీదుగా కూర్మన్నపాలెం వరకూ సాగింది. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు, మోడీ డౌన్ డౌన్, ఎవడ్రా అమ్మేది.. ఎవడ్రా కొనేది' నినాదాలు హోరెత్తాయి. పాదయాత్ర అనంతరం కూర్మన్నపాలెం కూడలిలోని ఉక్కు దీక్షా శిబిరం వద్ద సభ నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రగతిలో కాంట్రాక్టు కార్మికుల పాత్ర ఎనలేనిదన్నారు. యాజమాన్యం బెదిరిస్తే వారు బెదిరిపోరని తెలుసుకోవాలన్నారు. ప్లాంట్ కార్మికులు ఐక్యత కలిగిన వారని గుర్తెరగాలన్నారు. గతంలో దేశ వ్యాప్తంగా 22 సమ్మెలు జరిగితే, అవన్నీ స్టీల్‌ప్లాంట్‌లో శత శాతం విజయవంతమైన చరిత్ర ఉందన్నారు. ఉక్కు కర్మాగారం వల్లే గాజువాక ఇంతలా అభివృద్ధి చెందిందన్నారు. ప్లాంట్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటం వైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. కర్మాగార పరిరక్షణ కోసం కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిరక్షణ పోరాటంలో పాల్గొంటున్న వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం దారుణమని, వారిని టచ్ చేయాలని యాజమాన్యం, ప్రభుత్వం చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్యాకేజీ పేరిట డ్రామాలు ఆడుతూ ఉద్యోగులను, కార్మికులను తొలగించడం దారుణమన్నారు. కార్మికుల పోరాటానికి సిపిఎం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్ల ప్లాంట్‌పై ఎంత భారం పడుతోందో వివరించారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటే కాని మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడంలో చూపిన శ్రద్ధ విశాఖ ఉక్కుపై ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్యాకేజీ డబ్బులను ప్లాంట్ అభివృద్ధికి ఉపయోగించడం లేదని తెలిపారు. ఎన్నో కంపెనీలకు రాయితీలు ఇచ్చిన మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌పై మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇక్కడి ప్రజల ఓట్లుతో అత్యధిక మెజార్టీతో గెలిచిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్లాంట్ విషయాన్ని, కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో వైసిపి గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఉక్కు కార్మిక నాయకులు యు.రామస్వామి, వైటి.దాస్, దొమ్మేటి అప్పారావు, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, జి.శ్రీనివాస్, శ్రీనివాస రాజు, ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు మంత్రి రవి, వంశీ, గురునాధరావు, ఉమ్మిడి అప్పారావు, ఉరుకూటి అప్పారావు, సిపిఎం నాయకులు ఎం.రాంబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

విశాఖ మార్కెట్‌లోకి వెస్పా లగ్జరీ స్కూటర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ద్విచక్ర వాహన శ్రేణిలో పేరుగాంచిన వెస్పా లెజెండరీ స్కూటర్ బ్రాండ్ వెస్పా, హై-ఎండ్ లగ్జరీ స్కూటర్లను ఆదివారం విశాఖలో ప్రవేశపెట్టింది. పెదవాల్తేర్‌లోని వెస్పా అప్రిలియా కోసం పియాజియో డీలరు ఓరా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూమ్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సీ వరల్డ్ ప్రెసిడెంట్ వాలెంటినా మిశ్రా, ప్రిజం కాలేజ్ కరస్పాండెంట్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెస్పా కేవలం రవాణా సాధనంగా మాత్రమేకాక తరతరాల సాంస్కృతిక చిహ్నంగా, ప్రతిష్ఠాత్మకతకు నిదర్శనంగా ఉందన్నారు.

బైక్ దొంగతనం కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎంవిపి పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు ఈ నెల 19న తుపాకుల వంశీకృష్ణ తన వాహనాన్ని ఎవరో దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంవిపి క్రైమ్ ఎస్ఐ ఎం.అప్పలరాజు, సిబ్బంది గాలింపు చేపట్టారు. ఈ నెల 22న ఎంవిపి సెక్టార్ - 11లో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. వారు ఇలాగే మరికొన్ని దొంగతనాలూ చేసినట్టు వెల్లడైంది. దీంతో వారి నుంచి మూడు మోటార్ బైకులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన వై.అవిక్ కుమార్, దోలా పైడిరాజులను అరెస్టు చేశారు.

ఐపిఎల్ పోరుకు సర్వం సిద్ధం

నేడు ఢిల్లీ క్యాపిటల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్
ముఖ్య అతిథిగా హాజరు కానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
అధునాతన హంగులతో ఏసిఎ - విడిసిఎ మైదానం ముస్తాబు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2025లో భాగంగా విశాఖ వేదికగా సోమవారం జరగనున్న ఢిల్లీ క్యాపిటల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ టి 20 మ్యాచ్‌కు సర్వం సిద్ధమైంది. ఇరు జట్లు క్రీడాకారులు నాలుగు రోజుల క్రితమే విశాఖకు చేరుకొని ముమ్మర సాధన చేశారు. ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఏసిఎ - విడిసిఎ మైదానంలో ఇరుజట్లు వేరు వేరుగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి గెలుపుపై ధీమాను వ్యక్తం చేశాయి. ఈ మీడియా సమావేశాల్లో పాల్గొన్న ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర పటేల్, హెడ్ కోచ్ హేమాంగ్ బదానీ మాట్లాడుతూ ఈ సారి ఐపిఎల్‌ను విజయంతో ప్రారంభిస్తామని తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన రూల్స్ బౌలర్లకు అనుకూలంగా ఉన్నట్టు అభిప్రాయపడ్డారు. విశాఖ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశముందన్నారు. లక్నో సూపర్ జెయింట్స్ కోచ్ జస్టిన్ లంగర్ మాట్లాడుతూ తమకు బలమైన బ్యాటింగ్ లైనప్ ఉందని అన్నారు. ఆవేశ్ ఖాన్, శార్దూల్ ఠాకూర్ కీలకమైన ఆటగాళ్లని తెలిపారు.

ఏసిఎ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ స్టేడియం ఆధునికీకరణ పనులను జనవరిలో ప్రారంభించామని, సుమారు 600 - 800 మంది సిబ్బంది అహర్నిశలూ పనిచేసి కొద్ది కాలంలోనే స్టేడియంను సిద్ధం చేశారని తెలిపారు. సోమవారం జరిగే మ్యాచ్‌ను తిలకించేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తున్నట్టు తెలిపారు.

సర్వాంగ సుందరంగా స్టేడియం

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో రూ.40 కోట్లు వెచ్చించి స్టేడియాన్ని ఆధునికీకరించారు. నాలుగు అతి భారీ లిఫ్టలను ఏర్పాటు చేశారు. ఈ లిఫ్టల ద్వారా ఒకేసారి 64 మంది స్టేడియంలోని పై స్టాండ్లకు చేరుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే స్టేడియం బయటకు వచ్చేందుకు వీలుగా స్టేట్ కేసులను కూడా ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న పాత లైట్లు స్థానంలో రూ.9.5 కోట్లు వెచ్చించి నూతన 4జి ఎల్ఇడి లైట్లు అమర్చారు. వీటితోపాటు అత్యాధునికమైన ఏసీ వసతులతో 34 విఐపి బాక్సులను తీర్చిదిద్దారు. స్టేడియంలో ఉన్న 54 టాయిలెట్ల సంఖ్యను 250కు పెంచారు. మంచి సీటింగ్ సదుపాయం కల్పించారు.


సాధన చేస్తున్న క్రీడాకారులు

30 ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పిఎం.పాలెంలోని క్రికెట్ స్టేడియంలో సోమవారం జరగనున్న క్రికెట్ మ్యాచ్‌కు ఎపిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు విశాఖపట్నం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి.అప్పలనాయుడు మీడియాకు తెలిపారు. సుమారు 30 బస్సుల వరకు వివిధ ప్రాంతాల నుండి క్రికెట్ స్టేడియానికి తిరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు గాజువాక, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్, సింహాచలం, కూర్మన్నపాలెం నుంచి మధురవాడకు నడుస్తాయన్నారు.

మూట్ కోర్టు పోటీల విజేత గీతం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాల వేదికగా నిర్వహించిన జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ పోటీల్లో విజేతగా గీతం న్యాయ కళాశాల జట్టు నిలిచింది. ద్వితీయ స్థానాన్ని కెఎల్‌యు న్యాయ కళాశాల జట్టు దక్కించుకుంది. వారికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవి చీమలపాటి, జస్టిస్ డాక్టర్ పి.వెంకట జ్యోతిర్మయిలు బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. విజేతకు రూ 20 వేలు, రన్నర్‌కి రూ.10 వేలు అందించారు. ఈ సందర్భంగా జస్టిస్ రవి చీమలపాటి మాట్లాడుతూ న్యాయ శాస్త్రంపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు న్యాయ సంబంధమైన పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అందిపుచ్చుకునే దిశగా విద్యార్థులు దృష్టి సారించాలని అన్నారు. జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ఒక మంచి అవకాశంగా చెప్పారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం, ఎయు రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు, డాక్టర్ ఎల్‌వికె ప్రసాద్, న్యాయమూర్తులు ఆలపాటి గిరిధర్, బి.సాయి కల్యాణ్ చక్రవర్తి, జునైద్ అహ్మద్ మౌలానా, నేతి సత్యశ్రీ, విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బెవర సత్యనారాయణ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టౌన్ కొత్త రోడ్ ఏరియాలోని మధు జిమ్ ఇనిస్టిట్యూట్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జిమ్‌లో శిక్షణ పొందుతున్న 40 మంది రక్తదానం చేశారు. నిర్వాహకుడు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, వైసిపి సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ హాజరై రక్తదాతలను అభినందించారు. పలువురు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

ఎంజి టాటా ఇవి వాహనాల జోరు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పర్వత ప్రాంతాల్లో ఎంజి టాటా మోటార్స్‌కు చెందిన ఇవి వాహనాలు అత్యంత ప్రభావం చూపిస్తున్నాయని, వాటి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ఎంజి మోటార్స్ విశాఖపట్నం సేల్స్ హెడ్ జాన్సన్ అన్నారు. ఆదివారం ఉదయం బీచ్ రోడ్డులోని ఎంజి మోటార్స్ షోరూమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లోని పర్వత శ్రేణుల్లో ఎంజి మోటార్స్ ఇవి వెహికల్స్ అమ్మకాలు అధికంగా ఉన్నాయని, ఈ శుభ సందర్భంగా తమ సంస్థకు చెందిన ఐదు వాహనాలను తక్కువ డిస్కౌంట్లలో అందిస్తున్నామని తెలిపారు.

సదాశివరావు నగర్ ప్లాట్ ఓనర్లకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పిఎం.పాలెంలోని డాక్టర్ సదాశివరావు నగర్ ప్లాట్ ఓనర్లకు న్యాయం చేయాలని టిడిపి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ సదాశివరావు ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పివిఎస్ఎన్.గుప్తా కోరారు. ఈ మేరకు మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేశామని ఆదివారం మీడియాకు తెలిపారు. చాలా కాలం క్రితం డాక్టర్ సదాశివరావు నగర్ లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేసుకున్న వారు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తుంటే వాటికి ఎటువంటి ప్లాన్ అనుమతి ఇవ్వరాదని విఎంఆర్‌డిఎ అభ్యంతరం తెలుపుతూ జివిఎంసి కమిషనర్‌కు లేఖ రాయడం తగదన్నారు. విఎంఆర్‌డిఎ లేవనెత్తిన అభ్యంతరాలేవీ అక్కడ లేవన్నారు.

ప్రపంచ టేబుల్ టెన్నిస్ టోర్నీకి అంపైర్‌గా డివిఎస్‌వై.శర్మ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 25 నుంచి 30 వరకు చెన్నయ్‌లో జరగనున్న అంతర్జాతీయ ప్రపంచ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు ఎల్ఐసి విశాఖపట్నం డివిజన్‌లో పనిచేస్తున్న డివిఎస్‌వై.శర్మ బ్లూబ్యాడ్జ్ ఇంటర్నేషనల్ అంపైర్‌గా ఎంపికయ్యారు. భారతదేశంలో బ్లూబ్యాడ్జ్ హోదా కలిగిన మొదటి పది మంది అంపైర్లలో శర్మ స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శారద ప్రసాద్ దాస్, మేనేజర్ డి.రామారావు, కృష్ణ ప్రసాద్, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం.కామేశ్వరి, ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్, ఏపి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, ఎల్ఐసి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.



అర్చకుల కోసం భవనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అర్చకులు, పురోహితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, వారికోసం తన సొంత నిధులతో ఒక భవనం నిర్మించి ఇస్తానని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు అన్నారు. ఆదివారం విశాఖలోని శివాజీపార్క్‌లో శ్రీ బాలభాను అర్చక, పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఉపకార్ ట్రస్ట్ నుంచి పంచాంగ, ఉగాది కానుల వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ కుమార్, నాగు, అరుణ పాల్గొన్నారు.

ముగిసిన గీతం క్రీడా పోటీలు

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న గీతం స్టాఫ్ క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాలలో నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మంది పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ పోటీల్లో 65 మంది పురుష, 25 మంది మహిళా ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో మొత్తం 135 మంది సభ్యులు 15 జట్లుగా ఏర్పడి పోటీ పడ్డారు. క్రికెట్ పోటీలో 21 జట్లు నాకౌట్ పద్ధతిలో పోటీపడ్డాయి. గీతం క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ విజయకుమార్ ఆదివారం విజేతలకు పతకాలు, బహుమతులు అందజేశారు.

'ధ్యానం ద్వారా ఉత్తమ జీవితం'

ప్రజాశక్తి -ఆనందపురం : ధ్యానం ద్వారా ఉత్తమ జీవితం గడపవచ్చని కాకినాడకు చెందిన సంత్ నిరంకారీ సత్సంగం ప్రచారకర్త పవిత్ర చెప్పారు. బోని గ్రామంలో ఆదివారం సంత్ నిరంకారీ సత్సంగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోని అప్పలనాయుడు, బోని సర్పంచ్ అప్పలకొండ, సన్యాసినాయుడు, మీర్పూరి ప్రేమ, సత్యనారాయణరాజు, పార్వతమ్మ, శ్యామ్, రవి పాల్గొన్నారు.

భీమిలి బీచ్‌లో జోరుగా ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి -మధురవాడ : భీమిలి బీచ్‌లో సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా కట్టిన అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించే పనుల్లో జివిఎంసి అధికారులు వేగం పెంచారు. పునాదులతో సహా పెకలించి బుధవారం హైకోర్టుకు నివేదిక ఇవ్వాల్సి ఉన్న నేపథ్యంలో జివిఎంసి అధికారులు పరుగులు పెడుతున్నారు. నాలుగు ప్రొక్లెయినర్లను వినియోగించి తవ్వకాల జోరును పెంచారు. పునాదులను తొలగించడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఒక్కోచోట పది నుంచి పన్నెండు అడుగుల లోతులో బలమైన కాంక్రీట్ వేయడంతో తొలగింపులు కష్టంగా మారాయి. అయినా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జివిఎంసి సిబ్బంది విరామం లేకుండా పనిచేస్తున్నారు. భీమిలి బీచ్‌లో సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి పేరుతో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే... ఈ నేపథ్యంలో జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఈఎక్స్ 200 సామర్థ్యం గల బ్రేకర్, ఐకెట్ యంత్రాలతో బీచ్‌లో నిర్మించిన అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను సుమారు 10 అడుగుల భూమి లోపల వరకు తవ్వి తొలగిస్తున్నారు.



నిర్మాణాలను తొలగిస్తున్న ప్రొక్లెయినర్లు

ఎట్టకేలకు తారురోడ్డు పునర్నిర్మాణ పనులు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు స్థానిక జంక్షన్ నుంచి కొండపేట పంప్‌హౌస్ వరకు తారురోడ్డు పునర్నిర్మాణం పనులు ఎట్టకేలకు ఆదివారం ప్రారంభమయ్యాయి. గతేడాది తాగు నీటి సరఫరా నిమిత్తం జివిఎంసి ఆధ్వర్యాన కొత్తగా పైపులైన్ వేశారు. ఇందు నిమిత్తం రోడ్డును ఇరువైపులా తవ్వి పైపులైన్ వేశారు. రోడ్డును తవ్వేసి దాదాపు ఏడాది కావస్తున్నా రోడ్డు పునర్నిర్మాణ పనులు జరగక రాళ్లు తేలిన రోడ్డుపై రాక పోకలు ఇబ్బందిగా మారాయి. ఎట్టకేలకు రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు టిడిపి స్థానిక ఎస్సీ సెల్ నాయకులు తాటిపూడి అప్పలరాజు తెలిపారు. ఇందుకుగాను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

చెత్త దుకాణంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-మధురవాడ : పిఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. 5వ వార్డు పరిధి మారికవలస రహదారి పక్కనే మధురవాడ ప్రాంతానికి చెందిన జి.భద్రం స్క్రాప్ షాపు నిర్వహిస్తున్నారు. ఎండ వేడికి దుకాణంలో మంటలు చెలరేగి మొత్తం అగ్నికి అహుతి అయింది. స్థానికులు ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్: మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నామని కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు తెలిపారు. గొలుగొండ మండలం లింగంపేట గ్రామానికి చెందిన కర్రి అప్పలనాయుడు మద్యం అక్రమ రవణా చేస్తున్నాడన్న సమాచారంతో దాడి చేశామన్నారు. ఎనిమిది క్వార్టర్ బాటిల్స్‌ను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి- కోటవురట్ల: రామచంద్రంపాలెం శివారు సన్యాసిరాజుపాలెం వద్ద సింగంపల్లి వరలక్ష్మి ఇంటిలో దొంగతనానికి పాల్పడిన బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. రూ.2.20లక్షలు, అర తులం బంగారం స్వాధీనం చేసుకుని బాలుడిని జువైనల్ హోమ్ కు తరలించినట్లు తెలిపారు.

పోలమాంబ జాతరకు సన్నాహాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 9వ వార్డు పరిధి ముడసర్లోవ రోడ్డు, సంజయ్ గాంధీ కాలనీలోని గ్రామ దేవత పోలమాంబ జాతర మహోత్సవాలు వచ్చేనెల 11 నుంచి 15 వరకు జరుపుటకు ఆలయ కమిటీ నిర్ణయించింది. ఆలయ కమిటీ ఆధ్వర్యాన సంజయ్‌గాంధీ కాలనీ గ్రామ ప్రజలు, వివిధ సంఘాలు, కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు, ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఒమ్మి రాజు, కార్యదర్శి కెర్రు తాతారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒమ్మి రాజు మాట్లాడుతూ, పోలమాంబ అమ్మవారి పంచరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, యూత్ సిద్ధం కావాలన్నారు. ఏటా మాదిరిగానే అమ్మవారి జాతరను ఘనంగా జరిపేందుకు అందరం కష్టపడి పని చేయాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లను ఏర్పాటుచేసి జాతర జరపాలన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే అడ్డుకట్ట వేయరా?

ప్రజాశక్తి-పెందుర్తి : ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే తహశీల్దార్ అడ్డుకట్టు వేయరా అని మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రశ్నించారు. చినముసిడివాడ సర్వేనెంబర్ 113లో జరుగుతున్న పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను దోచుకుంటున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలుచేయడంలేదుకానీ ప్రభుత్వ భూములు దోచుకోవడం మాత్రం నెరవేరుతుందని విమర్శించారు. ఈ సర్వే నంబర్ 113లో ప్రభుత్వ స్థలమని, దీనిపై ఆర్‌డిఒ స్పందించకపోతే పోరాటానికి దిగుతానని తెలిపారు

విద్యుత్ సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-ఉక్కునగరం : టిజెఆర్ నగర్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథాన్ని కోరారు. కార్పొరేటర్ బొండా జగన్నాథం ఆదివారం వార్డులో పర్యటించారు. స్థానికులు చెప్పిన సమస్యలను ఎలక్ట్రికల్ ఎఇతో కార్పొరేటర్ మాట్లాడి పరిష్కరించాలని కోరారు. అనంతరం ఒక సామాజిక భవనం ఏర్పాటు చేయాలని, డ్రెయిన్లను మరమ్మత్తులు చెయ్యాలని కార్పొరేటర్‌కు స్థానికులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు రాజన్ రాజు, విజయరామరాజు, పావడ రమణమూర్తి, వై.భాస్కరరావు, రాజు, భీముడు, సింహాద్రి, వెంకటేష్, రాము పాల్గొన్నారు.

యాజమాన్యాన్ని దోషిగా నిలబెడతాం

- సిజె మిల్స్ లాకౌట్ బాధిత కార్మిక సంఘం

ప్రజాశక్తి -తగరపువలస : జ్యూట్ కార్మికులను, వారి కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర క్షోభకు గురిచేసిన చిట్టివలస జ్యూట్ మిల్లు యాజమాన్యాన్ని న్యాయస్థానం ముందు దోషిగా నిలబెడతామని చిట్టివలస జ్యూట్ మిల్స్ లాకౌట్ బాధిత కార్మిక సంఘం నాయకులు స్పష్టం చేశారు. చిట్టివలస జ్యూట్ మిల్లు కల్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు ఎన్.అప్పలరాజు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే సమక్షంలో అప్పటి గుర్తింపు సంఘంతో పాటు కొన్ని కార్మిక సంఘాలు యాజమాన్యంతో కుదుర్చుకున్న తప్పుడు ఒప్పందం ఫలితంగానే యాజమాన్యం నేటికీ కార్మికులకు నష్టం చేసే పద్ధతులు అనుసరిస్తుందని విమర్శించారు. చట్టాన్ని ధిక్కరించి కొంత మంది దళారులతో చేతులు కలిపి ఇష్టారీతిన భూములను అమ్ముకుని కోట్ల రూపాయలను అర్జిస్తుందని విమర్శించారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా, జ్యూట్ కార్మికుల పక్షాన న్యాయస్థానాన్ని ఆశ్రయించి దాదాపు 16 ఏళ్లుగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తుదకు న్యాయస్థానంలో జ్యూట్ కార్మికులే విజయం సాధిస్తారన్న విశ్వాసం తమకు ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు యరబాల తాతారావు, ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరమణ, సహాయ కార్యదర్శి జె.రమణ, చిల్ల దాలయ్యరెడ్డి, పి.శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం - శోంఠ్యాం

రేఖా నెం. 12/2025 **టెండరు ప్రకటన** **తేదీ.24-03-2025**

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, శోంఠ్యాం గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన **పనులను 2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే:28-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు శోంఠ్యాం గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	05	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ & బిగింపు పనులు	01	
3.	మంచినీటి పంపు ఆపరేటింగ్ & నిర్వహణ పనులు ప్లంబర్ పనులు	01	
4.	ఆఫీస్ స్వీపరు కమ్ అటెండర్	01	
5.	SWPC మిత్రా	01	

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ఎ.వెంకటరావు పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, శోంఠ్యాం, ఆనందపురం మండలం

సం/- లెంక లావణ్య, సర్పంచ్, గ్రామపంచాయితీ, శోంఠ్యాం, ఆనందపురం మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - వెల్లంకి

రేఖా నెం. 02/2025 **టెండరు ప్రకటన** **తేదీ.24-03-2025**

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన **పనులను 2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే: 28-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు వెల్లంకి గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	12	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ & బిగింపు పనులు	03	
3.	మంచినీటి పంపు ఆపరేటింగ్ & నిర్వహణ పనులు ప్లంబర్ పనులు	08	
4.	ఆటోడ్రైవర్ జీతం	01	
5.	ఆటో నిర్వహణ	01	
	గ్రామపంచాయితీ వినియోగంలో లేని పరికరములు వేలం		

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- జి.ఎ.వి.శ్రీరామమూర్తి పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, వెల్లంకి, ఆనందపురం మండలం

సం/- ఉప్పాడ లక్ష్మణరావు, సర్పంచ్, గ్రామపంచాయితీ, వెల్లంకి, ఆనందపురం మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - మామిడిలోవ

రేఖా నెం. 21/2025 **టెండరు ప్రకటన** **తేదీ.24-03-2025**

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, మామిడిలోవ గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన పనులను **2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే: 28-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు మామిడిలోవ గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	08	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ & బిగింపు పనులు	02	
3.	మంచినీటి పంపు ఆపరేటింగ్ & నిర్వహణ పనులు	05	
4.	ప్లంబర్ పనులు	02	

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ఎం.సత్యప్రసాద్, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, మామిడిలోవ, ఆనందపురం మండలం

సం/- బలిరెడ్డి మల్లిఖార్జునరావు సర్పంచ్, గ్రామపంచాయితీ, మామిడిలోవ, ఆనందపురం మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - ఆనందపురం

రేఖా నెం. 02/2025 **టెండరు ప్రకటన** **తేదీ.24-03-2025**

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, ఆనందపురం గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన **పనులను 2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే: 28-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు ఆనందపురం గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	08	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ & బిగింపు పనులు	02	
3.	మంచినీటి పంపు ఆపరేటింగ్ & నిర్వహణ పనులు ప్లంబర్ పనులు	08	
4.	ఆటోడ్రైవర్ జీతం	01	
5.	ఆటో నిర్వహణ	01	
	గ్రామపంచాయితీ వినియోగంలో లేని పరికరములు వేలం		

గమనిక : (1) పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- డి.రఘునాథబాబు పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, ఆనందపురం, ఆనందపురం మండలం

సం/- చందక లక్ష్మి, సర్పంచ్, గ్రామపంచాయితీ, ఆనందపురం, ఆనందపురం మండలం.

ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇప్పించాలి

సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో స్థానికుల విజ్ఞప్తి



జ్యోతినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

గాజువాక : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా జివిఎంసి 70వ వార్డు పరిధి దశమకొండలో సిపిఎం ఇంటింటా సర్వే చేశారు. పందులు బెడద ఎక్కువగా ఉందని, కొండ ప్రాంతాల్లో చెత్తలు తీసుకొని వెళ్లడం లేదని, విపరీతమైన దోమలు ఉన్నాయని, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగాయని ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, గొలగాని అప్పారావు, పల్లెల నర్సింగరావు, లోవరాజు, కృష్ణ, మంగ, దాలినాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 95వ పరిధి జ్యోతినగర్‌లో సిపిఎం నాయకులు సర్వే నిర్వహించారు. ఇళ్ల పట్టాలు, కాలువల సమస్యలను స్థానికులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.అనంతలక్ష్మి, బి.రమణి, సిఐటియు నాయకులు అప్పలనాయుడు, శంకరరావు, కాలనీవాసులు గంగమ్మ, మధు, గంగమ్మ, చిన్నమ్ములు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రజాసమస్యల పరిష్కారం, ధరాభారంపై సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 24న సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు కోరారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని సూరెడ్డిపాలెంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయనబాబు మాట్లాడుతూ విద్యుత్‌ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని, ఎస్‌సిలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడం లేదన్నారు. ప్రజాసమస్యలపై సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో వనం సూర్యనారాయణ. ఎర్ర దేవుడు పాల్గొన్నారు.



సూరెడ్డిపాలెంలో మాట్లాడుతున్న నాయనబాబు

అన్నెపు పరశురాం జీవిత చరిత్ర పుస్తకం అందజేత



జీవిత చరిత్ర పుస్తకాన్ని రామ్మోహనరావుకు అందజేస్తున్న వెంకట్రావు

ప్రజాశక్తి -మాధవధార : సినిమా దర్శకులు గూన అప్పారావు స్వీయ రచనలో వెలువడిన రావు బహదూర్ సర్ అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ కో-ఆర్డినేటర్ పప్పల రామ్మోహనరావుకు స్టీల్‌ప్లాంట్ సిఐటియు నాయకులు కూన వెంకటరావు అందజేశారు. ఈ సందర్భంగా కూన వెంకట్రావు మాట్లాడుతూ, ఆంధ్ర యూనివర్సిటీ అభివృద్ధికి అన్నెపు పరశురాం పాత్రో చేసిన సేవలు ఎనలేనివని గుర్తు చేశారు. ఉమ్మడి మద్రాస్, ఒడిశా రాష్ట్రాల నుండి పలుమార్లు చట్ట సభలకు ఎన్నికై బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు.



వైద్య పరీక్షలు చేస్తున్న సన్‌రైజ్ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్లు

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి -యంత్రాంగం

గాజువాక : గాజువాక చెందిన సన్‌రైజ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యాన అగనంపూడి సమీపంలోని శనివాడలో ఆదివారం పిల్లలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల వైద్యులు డాక్టర్ తిరుపతి, డాక్టర్ ప్రీతీలత హోరా, డాక్టర్ కె.ప్రతిభ, డాక్టర్ జి.నవీన్ ఆధ్వర్యాన 200 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వందమందికి రక్త పరీక్షలు ఉచితంగా చేశారు.

వేపగుంట : జివిఎంసి 52వ వార్డు పరిధి మద్రిపాలెం ఉడా లే అవుట్ ప్రాంతంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. మ్యాక్సీ విజన్ కంటి వైద్య పరీక్షలు, హెచ్‌ఎస్‌జి ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేసేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు శ్రీధర్ తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి అన్ని రకాల పరీక్షలు చేసి అవసరమైన మందులు శ్రీధర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఈటి సత్యనారాయణ, విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేయాలి

- ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి



ప్రజాశక్తి-ఆనందపురం: గ్రామ పంచాయతీలో నిధులు లేక అభివృద్ధి చేయలేకపోతున్నామని ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి పేర్కొన్నారు. గత రెండేళ్లుగా స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేయకపోవడంతో అభివృద్ధితో పాటు కనీసం పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా పంచాయతీ అభివృద్ధికి స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. గ్రామాలలో అనేక పనులు సమస్యలు ఉన్నాయన్నారు. ఆనందపురం పంచాయతీలో ఇండస్ట్రీలు, విద్యా సంస్థలు లేకపోవడంతో కేవలం ఇంటి పన్నులతోనే పంచాయతీలో అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాల్సి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఐదు నెలలుగా వేతనాలు కూడా లేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి స్టాంప్ డ్యూటీ నిధులు మంజూరు చేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

శాంతినికేతన్ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-వేపగుంట: 94వ వార్డు పరిధి నాయుడుతోట లోని శాంతినికేతన్ విద్యాలయం వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ కళ్యాణ మండపంలో పాఠశాల ప్రిన్సిపల్ లీలా కామేశ్వరి, డైరెక్టర్లు ప్రభాకర్, పట్నాయక్ పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో మండల విద్యాశాఖాధికారి సువర్ణ, అప్నా రాష్ట్ర ప్రతినిధులు మురళీమనోహర్, మణికుమార్, శైలజ పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

ప్రజాశక్తి-సీతమ్మధార : భగత్ సింగ్ స్ఫూర్తితో పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకుందామని పోర్టు సిఐటియు కె.సత్యనారాయణ పిలుపునిచ్చారు. పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారం నాటికి 174వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నం అభివృద్ధికి పోర్టే కారణమన్నారు. విశాఖ జిల్లాలో అన్ని సంఘాల మద్దతుని కూడగడతామన్నారు. పోర్టును రక్షించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఈ దీక్షలో త్రినాధరావు, సిహెచ్.నాయుడు, బి.జగన్, వెంకటేశ్వరరావు, భాస్కరరావు, ఉమామహేశ్వరరావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

డెలివరీ బాయ్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు బి.జగన్



బాధితుడిని పరామర్శించి వస్తున్న జగన్ తదితరులు

ప్రజాశక్తి -గాజువాక : డెలివరీ బాయ్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.జగన్ డిమాండ్ చేశారు. సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో డెలివరీ బోయ్ అనీల్‌ను శనివారం బట్టలు విప్పి కొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని, దాడికి పాల్పడిన యజమానిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. గతంలో ఇంటి పని చేసుకున్న గంగకు కాలు విరగ్గొట్టినప్పుడు పోలీసులు కఠినంగా వ్యవహరించుంటే ఇటువంటి పరిస్థితి మళ్లీ వచ్చేది కాదన్నారు. పోలీసు కమిషనర్ వెంటనే కల్పించుకొని ఆ యజమాని అరెస్ట్ చేయాలని కోరారు. లేకుంటే విశాఖ జిల్లాలో ఉండే గిగ్ వర్కర్లందర్నీ ఐక్యం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పరామర్శ

గాజువాకలో ఆర్‌కె.హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న స్విగ్గి బాయ్ అనీల్‌ను సిఐటియు నాయకులు ఆదివారం పరామర్శించారు. ఆయన్ను పరామర్శించిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి, ఆక్సిజన్ టవర్ సీనియర్ అధ్యక్షులు దేవి, నాయకులు పద్మ, కుమారి, గౌరి, గంగ, దేవి, గాజువాక జోన్ నాయకులు రాంబాబు, లోకేష్, అనీల్ తండ్రి రాము ఉన్నారు.

పద్మశాలి కుటుంబాలకు అండగా యువసేన

ప్రజాశక్తి-సీతమ్మధార : విద్య, వైద్యం ప్రధాన అంశాలుగా పేద పద్మశాలి కుటుంబాలకు అండగా ఉండేందుకు ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన ఉత్తరాంధ్ర జిల్లాల్లో నవశకానికి నాంది పలికిందని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి పెనుగొండ శ్రీనివాసరావు చెప్పారు. శంకరమఠం రోడ్ పద్మశాలి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు సుమారు 17 మంది పేద పద్మశాలి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. యువసేన ఆవిర్భావం సేవా కార్యక్రమాలను, భవిష్యత్ కార్యాచరణ, జిల్లా కమిటీ ఏర్పాటుపై వివరించారు. సేవే మార్గం ఐక్యతే లక్ష్యం అన్న నినాదంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన చేస్తున్న సేవా కార్యక్రమాల్లో యువత ముందుకు రావాలని రాష్ట్ర ప్రతినిధి గోపిశెట్టి రామాంజనేయులు బుష్టి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రతినిధి మునగపాటి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధులు తెడ్డపు అప్పారావు, గోలి వంశీకృష్ణ, కప్పల లక్ష్మణరావు, బొడ్డు శ్రీనివాసరావు, మునగాల గిరిధర్, సింగనమల నారాయణ పాల్గొన్నారు.

నిస్వార్థ సేవతో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి -గోపాలపట్నం : నిస్వార్థ సేవలే మంచి గుర్తింపు తెస్తాయని, అందుకు నిదర్శనం గోపాలపట్నం కళా సేవ పీఠం అని ప్రభుత్వ విప్ గణబాబు అన్నారు. గోపాలపట్నం కళా సేవాపీఠం 2025 సంవత్సరపు ఉగాది పురస్కారాల వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిస్వార్థంగా మన సంస్కృతి సంప్రదాయాలను, కళలను ప్రోత్సహిస్తూ కళాకారులను గౌరవించడం, పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రముఖ కార్టూనిస్ట్ అనుపోజు అప్పారావును 2025 ఉగాది పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సందవరపు సోములు, గౌరవాధ్యక్షులు చందు సుబ్బారావు, అధ్యక్షులు గోరపల్లి బంగార్రాజు, మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు, రైల్వే శ్రామిక యూనియన్ నాయకులు జి.శ్రీరామ్మూర్తి, పి.జాకబ్‌రాజ్, తెలుగుదేశం నాయకులు అజయ్ బాబు, మిద్దె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి-సీతమ్మధార : దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యాన జివిఎంసి 38వ వార్డుకు చెందిన విశాఖ నగర బంగారు వెండి వర్తక సంఘం అధ్యక్షులు మారోజు శ్రీనివాస్ జనసేన పార్టీలో చేరారు. శ్రీనివాస్‌తో పాటు ఈదలాడ శివాజీ, వాడుగురి వేణు, దార్ల ప్రసాద్, లాక్మోజు శ్రీను, కూరకాల కొండబాబు, మద్ది రాజు, మారుతీ, బుజ్జి, శ్రీను, సామోజు శ్రీను, దల్లి శ్రీనివాసరావు, పెద్దగాడి మన్మధరావుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

దివ్యశ్రీకి గవర్నర్ అభినందన

ప్రజాశక్తి- ములగాడ : రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో పాల్గొన్న సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్ పి.దివ్యశ్రీని రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అమరావతిలోని రాజభవన్‌లో అభినందించారు. దేశ సేవకు యువత అంకితం అవ్వాలని ఆయన సూచించారు. ఆదివారం నగరానికి విచ్చేసిన దివ్యశ్రీని సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, ఇతర ప్రోగ్రాం అధికారులు దివ్యశ్రీ సేవలను కొనియాడారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి రూ.5,54,579ను లబ్ధిదారులకు చెక్కుల రూపంలో స్థానిక ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉషాకిరణ్, ఎమ్.డి.నజీర్, కోయిలడు వెంకటేష్, గంప ధర్మారావు పాల్గొన్నారు

నందగిరినగర్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 44వ వార్డు నందగిరినగర్‌లో నందగిరినగర్ సేవా సంఘం ఆధ్వర్యాన లక్ష్మీ గాయత్రి హాస్పిటల్ ఎమ్‌డి కాండ్రేగుల వెంకట రామకుమార్ సహకారాలతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వందమందికి పైగా రోగులకు సుగర్, జనరల్ చెకప్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కెవి.రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతినెలా వివిధ ప్రాంతాలలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, నర్స్ ప్రవంతి, స్టాఫ్ దినేష్, సురేష్, సేవా సంఘం ప్రతినిధులు జయకుమార్, బొడ్డేటి ప్రకాష్, గేదెల వెంకన్న, బసవ గౌరీశంకర్ పాల్గొన్నారు.

గోవాడ సుగర్స్ ఆధునికీకరణ హామీ నిలబెట్టుకోవాలి

- చోడవరం ఎమ్మెల్యే రాజు వ్యాఖ్యలు దుర్మార్గం
- సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో నడుస్తున్న ఏకైక సహకార చక్కర కర్మాగారం గోవాడ సుగర్స్ ఆధునీకరణ హామీని నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లాకార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీని మూసేసి, డిస్టలరీ బాటలింగ్ ఫ్యాక్టరీగా మారుస్తామని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లాలో సహకార రంగంలో నాలుగు సుగర్ ఫ్యాక్టరీలుంటే ఇప్పటికే మూడింటిని మూసేశారన్నారు. తమను గెలిపిస్తే గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి నడిపిస్తామని, రైతులకు, కార్మికులకు అండగా వుంటామని, అవసరమైతే సొంత డబ్బులైనా పెట్టి ఫ్యాక్టరీని నడిపిస్తామని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ ఇచ్చిన హామీని గాలికొదిలేసి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కార్మికులు, రైతులను మోసంచేయడమేనన్నారు. ఇప్పటికే రైతులకు రూ.32 కోట్లు 30లక్షలు, కార్మికులు రూ.7 కోట్లు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సుగర్ ఫ్యాక్టరీ స్థానంలో డిస్టలరీ బాటలింగ్ ఫ్యాక్టరీగా మార్చాలని సిఎం చంద్రబాబును కోరితే, డిపిఆర్ సిద్ధం చేయమన్నారని ఎమ్మెల్యే రాజు ప్రకటన చేయడమంటే చోడవరం, మాడుగుల ప్రాంతాల రైతులకు ద్రోహం చేయడమేనన్నారు. చెరకు పంటకు బదులుగా మొక్కజొన్న సాగుచేస్తే రైతులకు లక్షల ఆదాయం వస్తుందని ఎమ్మెల్యే ఉచిత సలహాలు మానుకోవాలన్నారు. జిల్లాలో 10 లక్షల ఎకరాలు భూమి వుంటే గోవాడ సుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 30వేల ఎకరాల్లో రైతులు చెరకు పండించి ఫ్యాక్టరీకి తరలించి తమ జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. నేడు పూర్తిగా చెరకు పంటను తీసివేసి ఆ స్థానంలో వేరొక పంటలు వేయాలని అంటుండడం అత్యంత దుర్మార్గమన్నారు. తీవ్ర కాలుష్యాన్ని వెదజల్లే డిస్టలరీ ఫ్యాక్టరీని జనవాసానికి దూరంగా పెట్టాలన్నారు. జిల్లాలో వివిధ సెజ్‌ల పేరుతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వేలాది ఎకరాల భూమిని సేకరించిందని, వాటిల్లో కొత్తగా డిస్టలరీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ఉపాధి దొరుకుతుందన్నారు. ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు మాటలను బట్టి చూస్తే, కావాలనే గడచిన రెండు నెలల కాలంలో 30 సార్లుపైగా ఫ్యాక్టరీ ఆగిపోవడానికి, రైతుల చెరకు ఎండిపోవడానికి, ఫ్యాక్టరీ నష్టం రావడానికి చూస్తున్నారని అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలు ఒత్తిడి తీసుకొచ్చి, గోవాడ సుగర్స్‌ను ఆధునీకరించాలని, లేకుంటే రైతాంగాన్ని సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

బాధిత రైతులను ఆదుకోవాలి



కాలిపోయిన జీడి తోటలను పరిశీలిస్తున్న సిసిఎం నేత వెంకన్న

ప్రజాశక్తి- వడ్డాది : బుచ్చయ్యపేట మండలం ఎల్‌బిపి అగ్రహారం రెవెన్యూ పరిధిలో 20 కుటుంబాలకు చెందిన 40 ఎకరాలు జీడీ తోటలు అగ్నికి ఆహుతయ్యాయి. లక్షలాది రుపాయల ఆస్తినష్టం జరిగింది. ఈ ఏడాది పూత, పిందె ఆశాజనకంగా ఉండడంతో మంచి దిగుబడులు, లాభాలు వస్తాయనిరైతులు ఆశగా ఉన్న తరుణంలో గురువారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న, మండల కార్యదర్శి పిన పాత్రని సాంబశివరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌వి. నాయుడు కాలిపోయిన జీడి తోటను పరిశీలించిన అనంతరం బాధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత పెద్దమొత్తంలో నష్టం జరిగినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. బాధిత రైతులనుప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు, కార్యక్రమంలో కురస శంకరరావు అనిమిరెడ్డి దొంగబాబు, బోడా కొండబాబు, గోరపల్లి వెంకయ్యమ్మ, గోరపల్లి సత్తిబాబు, అనిమిరెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.

దిబ్బిడిలో మంచినీటి బోరు



బోరును ప్రారంభిస్తున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలపరిషత్ నిధులతో దిబ్బిడిలో మంచినీటి బోరును విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాయుడు, ఉప సర్పంచ్ చిన్ని పైడిరాజు, గొన్నాబత్తుల శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షులు ముమ్మిన సూర్యనారాయణ పెదరెడ్ల రాజు, ముమ్మిన నాగరాజు, గాలి సూరిబాబు, సేనాపతి శ్రీనివాసరావు, సేనాపతి మణికంఠ పాల్గొన్నారు.

నగదు పరిహారం చెల్లించాకే రోడ్డు విస్తరణ



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అచ్యుతాపురం, అనకాపల్లి ప్రధాన రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోయిన బాధితులకు నగదు రూపంలో పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అచ్యుతాపురంలో మండల కన్వీనర్ ఆర్ రాము అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రోడ్డు విస్తరణ బాధితులకు పరిహారం చెల్లించకుండా పనులు ప్రారంభించడానికి ప్రభుత్వ పెద్దలు అత్యుత్సాహం చూపుతున్నారన్నారు. నిర్వాసితులతో చర్చించి పరిహారంపై స్పష్టత లేకుండానే టిడిఆర్‌బాండ్లు ఇస్తాం, పనులు ప్రారంభించాలంటూ ఎమ్మెల్యే ఏకపక్షంగా ప్రకటించడం సరికాదన్నారు. 2013 భూ సమీకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పునరావాసం, ప్యాకేజీని ఇవ్వడంతోపాటు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న చిరు వ్యాపారులకు నష్టపరహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కాండ్రేగుల రామ సదాశివరావు ,కర్రి .అప్పారావు ,బుద్ధ .రంగారావు, పూడిమడక శాఖ కార్యదర్శి చాపల .తాతయ్య,, అచ్యుతాపురం శాఖ కార్యదర్శి కే సోమనాయుడు, హరిపాలెం శాఖ కార్యదర్శి బి .రామ్‌కుమార్ పాల్గొన్నారు


రామ్‌చరణ్ అభిమానుల రక్తదానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : సినీ హీరో రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అచ్యుతాపురంలో ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు సౌజన్యంతో ఆయన అభిమానులు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ప్రారంభించారు. కేకు కట్‌చేసి, రామ్‌చరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో లాలం చందు, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల వ్యవస్థాపకులు ధర్మిరెడ్డి ప్రసాద్, కొండ్రపు రమణ, పవన్ విజయ్ శ్రీను నరేష్ విజయ్ కుమార్ నాని ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్‌టిఐ కమిటీ జిల్లా ఉపాధ్యక్షునిగా అప్పలరాజు



నియామకపత్రం అందుకుంటున్న అప్పలరాజు

ప్రజాశక్తి - పరవాడ: ప్రజా సంకల్ప వేదిక, ఆర్‌టిఐ కమిటీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడుగా అర్జిల్లి అప్పలరాజును జాతీయ అధ్యక్షుడు మదిరే రంగసాయిరెడ్డి నియమించి, ఆదివారం పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.

ఆవఖండంలో అక్రమాలను అరికట్టాలి



మాట్లాడుతున్న కర్రి అప్పారావు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి ఆవఖండంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు .ఆదివారం అనకాపల్లిలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి అప్పారావు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకుడు కోరిబిల్లి శంకరరావు, ఆమ్‌ఆద్మీ నాయకుడు కొణతాల హరనాథ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ, ఆవఖండం నుంచి దిగువకు వరదనీరు మళ్లిపోయే 11కాలువలను జాడ లేకుండా చేశారని, గ్రావెల్‌తో చదును చేసి హద్దులను చెరిపేశారన్నారు. దీని వల్ల వరదనీరు దిగువకు మళ్లిపోయే వీలు లేక అనకాపల్లి పట్టణానికి, పంటపొలాలకు వరదనీటి ముంపు ప్రమాదం పొంచి ఉందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, జివిఎంసి వెంటనే స్పందించి, గ్రావెల్ తరలిస్తున్న ప్రొక్లెయినర్,వ ఆహనాలను సీజ్‌చేసి, బాధ్యులైన రియల్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఆవఖండంలో టౌన్‌షిప్ వెలిస్తే, అనకాపల్లి పట్టణం ముంపుబారిన పడి, తంపరగా మారడంఖాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు చేపట్టకుంటే ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు

ప్రజా విశ్వాసం కోల్పోతున్న కూటమి

ప్రజాశక్తి- దేవరాపల్లి : డబుల్ ఇంజిన్ సర్కార్లు ప్రజలను మోసం చేశాయని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ విమర్శించారు. కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాయన్నారు. ఆదివారం దేవరాపల్లిలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేమల కన్నబాబు అధ్యక్షతన సిపిఐ మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గోవాడ చక్కెర ఫ్యాక్టరీ నిర్వీర్యం చేసే దిశగా చర్యలు చేపడుతున్నారన్నారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి అప్పలరాజు వియ్యపు రాజు, కాసుబాబు, దేముడుబాబు పాల్గొన్నారు. మండల కార్యదర్శిగా కన్నబాబును ఎన్నుకున్నారు.

ఫ్లైఓవర్ వద్దు.. రోడ్డు విస్తరించండి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అచ్యుతాపురం వద్ద ప్రభుత్వం ప్రతిపాదించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దని, రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, భవన యజమానుల సంఘం ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు దేశంశెట్టి అప్పలనాయుడు అధ్యక్షతన సమావేశంలో పలువురు భవన యజమానులు మాట్లాడుతూ సెజ్‌లో తక్కువ ధరకు భూములిచ్చిన తామంతా వచ్చిన డబ్బులతో ఇక్కడ ఇళ్లు నిర్మించుకున్నామని, ఇపుడు ఫ్లైఓవర్ పేరుతో పక్కా భవనాలు, ఉపాధిని కోల్పోయి నిర్వాసితమౌతా యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విశాఖ, ఎలమంచిలి రోడ్డులో ప్రయాణిస్తున్న వాహనాల కాలుష్యం తో అవస్థలు పడుతున్న తమకు ఇపుడు ఫ్లైఓవర్‌తో ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, రోడ్డు విస్తరణ సరిపోతుందని అంటున్నారు. అప్పన్నపాలెం నుంచి సెజ్ ముఖద్వారానికి, అలాగే చోడపల్లి నుంచి రామన్నపాలెం వైపు రోడ్డుకు, చోడపల్లి నుంచి వెంకటాపురం వైపు, అలాగే మార్టూరు రోడ్డును విస్తరించి అచ్యుతాపురం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించాలని సూచించారు. సంఘం కార్యదర్శి బండారు కుమార్, రాజన్న సన్యాసినాయుడు, పల్లి శేషగిరిరావు, సరగడము శ్రీధర్ పాల్గొన్నారు.

పాడైన రోడ్లను క్వారీ యజమానులతో బాగుచేయించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : క్వారీ లారీల వల్ల పాడౌతున్న రోడ్లను వాటి యాజమాన్యాలతోనే బాగుచేయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొణతాల హరినాథ్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం పాడైన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆయా మార్గాల్లో వెళ్లే బస్సులు, కార్లు, ఆటోలు, బైక్‌ల వల్ల రోడ్లు పాడవ్వలేదని, సామర్థ్యం కంటే ఎక్కువ బరువుతో వెళ్లే లారీలే రోడ్లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. శారద బ్రిడ్జి సామర్థ్యాన్ని కూల్చేయే ప్రమాదం ఉందని, రోడ్లన్నీ రోజురోజుకీ ఛిద్రమైపోతున్నాయన్నారు. నష్టం తీవ్రం కాకముందే క్వారీలు, లారీల యజమానులతో పాడైన రోడ్లను బాగుచేయించాలని కోరారు. తక్షణమే స్పందించకుంటే క్వారీ లారీలను రోడ్లపై తిరగనివ్వబోమన్నారు.

పిచ్చుకల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-.అనకాపల్లి :అంతరిస్తున్న పిచ్చుక జాతితోపాటు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలని ఎంపీ సీఎం రమేష్ వ్యక్తిగత సహాయకులు విజయ్ నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక సత్యనారాయణ సూర్యనారాయణ ఆలయాలు, భోగ లింగేశ్వర ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టర్ ఆధ్వర్యంలో పిచ్చుక గూళ్లను, వరి కంకులను ఏర్పాటు చేశారు. భోగ లింగేశ్వర దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, సత్యనారాయణ సూర్యనారాయణ దేవస్థాన చైర్మన్ బొడ్డేడ మురళి, ఆర్ అనిత, బిఎస్ ఎంకె జోగినాయుడు, పెంటకోట ఉమామహేశ్వరరావు, ఎల్లపు సూరి అప్పారావు, వంకాయల ఈశ్వరరావు, పేరూరి చిన్నిస్వామి, నైశెట్టి సత్తి బాబు, బేతాళం శేషసాయి, పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -అచ్యుతాపురం : రామన్నపాలెం పంచాయతీలో రూ ఐదు లక్షలతో డ్రైనేజీ, శ్మశానవాటికకు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణ పనులకు ఆదివారం స్థానికసర్పంచ్ డ్రీమ్స్ నాయుడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చోడపల్లి ఎంపిటిసి లాలం శ్రీను, మాజీ ఎంపిటిసి ధర్మిరెడ్డి సన్యాసినాయుడు, ధర్మిరెడ్డి నాయుడుబాబు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ధర్మిరెడ్డి వెంకటస్వామి నాయుడు, ధర్మిరెడ్డి శ్రీను, ధర్మిరెడ్డి ప్రసాద్, ధర్మ రెడ్డి నాగేశ్వరరావు, రెడ్డి నంద, ధర్మిరెడ్డి తాతబాబు, ధర్మిరెడ్డి రాజు, సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి. -సబ్బవరం/ కశింకోట.: అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షను వచ్చేనెల 13 కు వాయిదా వేసినట్లు సబ్బవరం బాలురు, తాళ్లవలస బాలికల గురుకులం ప్రిన్సిపల్స్ ఎన్. రామకృష్ణ, జి. గ్రేస్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.వచ్చేనెల 6న జరగాల్సిన పరీక్షను 13కు వాయిదా వేశారని, విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని కోరారు

నూకాంబిక ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా గొల్లబాబు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి నూకంబికా కొత్త అమావాస్య జాతర ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పీలా నాగశ్రీను (గొల్లబాబు)ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ సభ్యులుగా సూరే సతీష్,దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మిని నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో నూకాంబిక జాతరకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న వేడుక నిర్వహణను ప్రతిష్టాత్మంగా తీసుకుని చర్యలు చేపడుతున్నారు. ఉత్సవ కమిటీ నియమాకం పట్ల హర్షం వ్యక్తమౌతోంది.

సెయింట్ జాన్స్ పాఠశాల స్నాతకోత్సవం

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్ పాఠశాలలో ఆదివారం యుకెజి చిన్నారులకు స్నాతకోత్సవం ర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బత్తుల అనురాధ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. వారి ఆలోచనలను ప్రోత్సహిస్తే చిన్నారులు ఆశించిన లక్ష్యానికి చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూపనంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిభ విద్యాలయ తల్లిదండ్రుల సమావేశం

ప్రజాశక్తి- సబ్బవరం : స్థానిక ప్రతిభ విద్యాలయంలో తల్లిదండ్రుల కమిటీ వార్షిక సమావేశం నిర్వహించారు. ప్రతిభా విద్యాలయం కరెస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ పాల్గొని విద్యా సంవత్సరంలో జయాలు, తల్లిదండ్రుల సూచనలపై సమీక్షించారు. విద్యార్థుల అభివృద్ధిని పెంపొందించే కొత్త కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం ప్రకటించినట్లు తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో ఎన్‌సిసి విభాగం స్థాపించనున్నట్లు తెలిపారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటుతోపాటు, సిబిఎస్‌ఇ సిలబస్ అమలుకు సన్నాహాలు ప్రారంభించారన్నారు. డిజిటల్ తరగతులను ప్రవేశపెట్టామన్నారు. తల్లిదండ్రుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా తదుపరి చర్యలు కొనసాగిస్తామని కరస్పాండెంట్ రమణ ప్రకటించారు.

84 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : సత్యసాయి సేవా సమితి సభ్యుల సహకారంలో దేవరాపల్లిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 84మందికి వైద్యసేవలు అందించారు. ఎస్. కోట చెందిన కోలపర్తి మల్లి స్పెషాలిటీ ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణులు, జనరల్ సర్జన్ పి.వరలక్ష్మి శిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించి, కొంతమందిని మెరుగైన వైద్యం, ఆపరేషన్లకు రిఫర్ చేశారు. మిగతా వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ గణేష్, వైద్య బృందం, సత్యసాయి సేవా సమితి మహిళలు సహకరించారు.

నేడు ఉపాధి సామాజిక తనిఖీల ప్రజావేదిక

ప్రజాశక్తి- కశింకోట : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు నిర్వహించిన సామాజిక తనిఖీల్లో గుర్తించిన అంశాలపై 17 విడత ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వివి రవి కుమార్ తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి అంచనాలు రూపొందించండి

ప్రజాశక్తి -చోడవరం : గౌరీపట్నం బ్రిడ్జి నుంచి ఎలిశెట్టి, కొరపాల వారి కల్లాల మీదగా వడ్డాది బిటిరోడ్ వరకు పునర్నిర్మాణ పనులు చేపట్టడానికి స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆదివారం పరిశీలించారు. ఆదివారం స్థానిక నాయకులతో కలిపి బైకుపై వెళ్లి రోడ్డ నిర్మాణ పనులు ఎలా చేపట్టాలనే దానిపై ఆరా తీశారు. అనంతరం అధికారులతో మాట్లాడి త్వరితగతిన అంచనాలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ గంగాధర్ జనసేన నాయకుడు శిరపురపు రమేష్, సకూరు కోటేశ్వరరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘననివాళి



కెజిహెచ్ వద్ద భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ నేతలు



ఆరిలోవలో భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు

ప్రజాశక్తి-యంత్రాంగం

అచ్యుతాపురం : అచ్యుతాపురంలో భగత్ సింగ్ విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత పోరాట విశేషాలను వివరించారు. ప్రతి ఒక్కరూ భగత్ సింగ్ పోరాటాలను ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సుకు పనిచేయాలని పిలుపునిచ్చారు. పోరాటంతోనే సమస్యలు పరిష్కారమౌతా యన్నారు కార్యక్రమంలో జెవి నాయకులు బి రాంకుమార్, సిఐటియు నాయకులు ఆర్. రాము, కె..సోమునాయుడు, యువకులు సిఎం నాయుడు, గొర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లిలో, డివైఎఫ్ఐ, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి, ఎన్.నారాయణ రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేవుడునాయుడుపూలమాలవేసి, నివాళు లర్పించారు.కార్యక్రమంలో సిహెచ్ రామకృష్ణ, ధోని కాసియా, వై రాము, వై రాజేశ్వరి, గాయత్రి, ఎన్ లక్ష్మీనారాయణ, సిహెచ్ గంగరాజు, సిహెచ్ పవన్ కుమార్, నూకరాజు పాల్గొన్నారు.

యలమంచిలి : స్థానిక గ్రంథాయంలో భగత్‌సింగ్, సుఖదేవ్ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతకాయల శివాజీ, లైబ్రేరియన్ ఆనంద్ కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. డివైఎఫ్ఐ నాయయకులు పార్థు, వాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జె.శ్రీను పాల్గొన్నారు.

మునగపాక: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భగత్ సింగ్ విగ్రహానికి సిపిఎం నాయకులు ఎస్ బ్రహ్మాజీ, పి.సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధీర్, వెంకట్రావు, భూషణం, సతీష్ పాల్గొన్నారు.



మునగపాకలో భగత్‌సింగ్‌కు సిపిఎం నేతల నివాళి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాఖ కలెక్టరేట్ : స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకుని కెజిహెచ్‌లో ఆదివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కెజిహెచ్ డాక్టర్ సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆమె భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు డివైఎఫ్ఐ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ప్రయోజనాలను వివరించారు. డివైఎఫ్ఐ సేవాతత్పరతను కొనియాడారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్ఎన్.రాజు, కె.సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రావణ్, గణేష్, నాయకులు అనిల్, సురేష్ పాల్గొన్నారు.

మధురవాడ : మధురవాడ మార్కెట్ కూడలి వద్ద సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, బాలల సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యాన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల వర్ధంతిని న్విహించారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వార్వా, నివాస్ సంఘాల నాయకులు బొత్స నరసింహమూర్తి, గుర్రాల రఘురామ్ తదితరులు మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్య వాదుల గుండెల్లో దడ పుట్టించిన గొప్పవీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ అని కొనియాడారు. అనంతరం మధ్యాహ్నం వరకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు జి.కిరణ్, డి.కొండమ్మ, సిహెచ్.శేషుబాబు, ఎల్.పద్మ, బి.ఉష, డి.ఉమాశైలు, జి.మంగశ్రీ, మేఘన, డి.అప్పలరాజుపాల్గొన్నారు.

మధురవాడ బజారు బస్టాప్ నుంచి సిపిఐ ఆధ్వర్యాన కాగడాల ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ నాయకులు వి.సత్యనారాయణ, తిరుపతిరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

తగరపువలస : స్థానిక జిఆర్.భవన్‌లో సిపిఐ, చిట్టివలస లేబర్ యూనియన్ ఆధ్వర్యాన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సోషల్ వర్కర్ సుంకర రామ్ ప్రసాద్, సిపిఐ నాయకులు కానూరు రాంబాబు, మోర అప్పలరాజు పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డు పరిధి బివిఆర్.నగర్ కాలనీ గ్రామ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, దేశం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. గ్రామ సంఘం నాయకులు నాగరాజు, రమణ, లోకేష్, ఐద్వా నాయకులు అన్నపూర్ణ, మణి తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు కోలాటం ప్రదర్శించారు.

ఆరిలోవ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వద్ద శ్రీసాయి భగత్ ఆటోస్టాండ్ కార్మికుల ఆధ్వర్యాన సభ నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, స్టాండ్ నాయకులు రాజేష్, ఉదయ భాస్కర్, శంకర్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేష్, అప్పన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ములగాడ : జివిఎంసి 63వ వార్డు పరిధి కాకరలోవ భగత్‌సింగ్ జంక్షన్‌లో భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ నాయకులు గుడాల రాంబాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నూనెల సూరిబాబు, కనకారావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

గాజువాక : అక్కిరెడ్డిపాలెంలో భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం :ఉక్కునగరం సిఐటియు కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, వెంకట్రాం, జి.ఐశ్వర్య, పుల్లారావు, సూరిబాబు, పృథ్వి, యు.రామస్వామి, రాజేశ్వరరావు, డిఎస్ఆర్‌టి.మూర్తి పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు పరిధి రామకృష్ణనగర్ కాలనీలో డివైఎఫ్ఐ ఆధ్వర్యాన కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు, శ్రావణ్, శరత్, శాంతమ్మ, శంకర్, పైడిరాజు పాల్గొన్నారు.

పరవాడ : భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా పరవాడ బిసి హాస్టల్‌లో భగత్ సింగ్ చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.



పరవాడలో భగత్‌సింగ్‌కు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

'నన్ను కెలికితే పోలీస్ కేసులు పెట్టిస్తా'

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు



మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : తననెవరైనా కెలికితే పవర్ చూపిస్తానని, తాను తలచుకుంటే పోలీస్ కేసులు పెట్టిస్తానని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మండల సభ్యులను హెచ్చరించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కోన సంధ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కలిసిపని చేద్దామని,. ఎవరైనా అనవసరంగా కెలికితే కేసులు తప్పవని వాచ్చరించారు. రక్షణ దృష్ట్యా బార్క్, నావెల్ బేస్ పనులను అడ్డుకోవద్దని, పరిహారమంటూ పనులు అడ్డుకోవద్దన్నారు. ఎవరైనా అడ్డగించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అధికారులు చూసుకుంటారన్నారు. నిర్వాసితుల సమస్యలను సావధానంగా పరిష్కరిస్తా మన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.. ఏలేరు కాలువ ద్వారా గోదావరి మిగులు జలాలు రప్పించేందుకు ప్రతిపాదనలు తయారవుతున్నట్లు తెలిపారు. మండలం లోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. సమావేశంలో ఎంపిడిఒ ప్రభాకర్ రావు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ కె సూర్యనారాయణ, పంచాయతీ రాజ్ డిఇ వీరభద్రరావు, జడ్పిటిసి సభ్యుడు నర్మాల కుమార్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- కె. కోటపాడు : పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని బతివాని పాలెం పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం కె. కోటపాడు మండలం గుల్లేపల్లి గ్రామానికి చెందిన రంగలై నాగమణికి రూ.3, 57,777లు, చీడికాడ మండలం తిరువూరుకు చెందిన ముర్రు వెంకన్న నాయుడుకు రూ. 56,269, సింగవరం గ్రామానికి చెందిన భూపతి భాస్కర వెంకటేశ్వర్లుకు రూ.2 లక్షల సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. టిడిపి మండల అధ్యక్షులు రొంగలి మహేష్, కన్నూరు సూర్యనారాయణ, బండారు నరసింహ నాయుడు, జూరెడ్డి రాము, సబ్బవరం రామ నాయుడు, బండారు ప్రసాద్, శంకరరావు, ఇంజరు కృష్ణ పాల్గొన్నారు.

వరహాల దొరకు సత్కారం

ప్రజాశక్తి-.అనకాపల్లి : వారం రోజుల క్రితం రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర లారీ ఢీకొట్టడంతో రైలు పట్టాలు తప్పిన సందర్భంలో రన్నింగ్‌లో ఉన్న రైలును ఆపి ప్రమాదాన్ని నివారించిన రైల్వే లోకో పైలెట్ సుంకర వరహాల దొరను ఆదివారం మాజీ ఎమ్మెల్సీ మాధవ్ సత్కరించారు. మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన వరహాల దొర ప్రమాదాన్ని నివారించి ఎంతోమంది ప్రాణాలు కాపాడి పలువురి మన్ననలు అందుకున్నా రన్నారు. కార్యక్రమంలో గంగుపాము నాగేశ్వరరావు, పీల బుజ్జి, కొలపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - యలమంచిలి : సీనియర్ నేషనల్ హాకీ అనకాపల్లి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను క్రీడాకారులు జి.ప్రసాద్, బి.కుసుమకుమార్ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అభినందించారు. ఆదివారం జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొఠారు నరేష్ వీరిని ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. ఈనెల 25నుంచి కాకినాడలో జరిగే శిక్షణలో వీరు పాల్గొంటారని తెలిపారు.

టిడిపి సభ్యత్వ కార్డుల అందజేత

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : టిడిపి సభ్యులుగా నమోదైన వారికి ఆదివారం సభ్యత్వ కార్డులను మండల టిడిపి అధ్యక్షుడు గోకవాడ కోటేశ్వరరావు బుచ్చయ్యపేటలో అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి దేవర అప్పారావు, గొన్నాబత్తుల శ్రీనివాసరావు, ముమ్మిన నాగరాజు, ద్వారపు రెడ్డి నాయుడు, చిన్ని పైడిరాజు, సేనాపతి శ్రీనివాసరావు, ద్వారపురెడ్డి శంకరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
సోమవారం 24 మార్చి 2025

అధికారుల తీరును నిరసిస్తూ..

జీలుగులోవలో గిరిజనుల ధర్నా



నినాదాలు చేస్తున్న సిపిఎం నేతలు, గిరిజనులు

ప్రజాశక్తి -కొత్తకోట:జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలను అమలు చేయని అధికారుల తీరు ను నిరసిస్తూ రావికమతం మండలం చీమలపాడు శివారు జీలుగులోవలో ఆదివారం ఆదివాసీ గిరిజనులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు కె గోవిందరావు, గిరిజన సంఘం సభ్యులు కొర్రా బాలరాజు, సీదిరి బాలరాజు తదితరులు మాట్లాడుతూ సామాలమ్మ కొండపై జీలుగులోవ గ్రామంలో సుమారు ఎనిమిది కుటుంబాలు పీవీటిజీ తెగకు చెందిన గిరిజనులు జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి కనీసం సౌకర్యాలు లేవని వివిధ పత్రికలు, జాతీ య మీడియాలలో వచ్చిన కథనాలను స్పందిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్ 2022 లో ఆదివాసీ గిరిజనులకు కనీస అవసరాలు కల్పించాలని అప్పటి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసారని పేర్కొన్నారు. దీనికి స్పందించి అప్పటి నర్సీపట్నం ఆర్డిఓ గోవిందరావు స్వయాన కొండ శిఖర గ్రామానికి నాలుగు కిలోమీటర్లు కాలి నడకన వచ్చి గిరిజన కష్టాలు క్షేత్ర స్థాయి లో పరిశీలించి నివేదిక పంపారని తెలిపారు. ఆయన బదిలీ అనంతరం వచ్చిన అధికారులు స్థానిక ఆదివాసీలను కొండ దిగువకు రావాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, దీనికి గిరిజనులు అంగీకరించారని, చీమలపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్169 లో30 సెంట్లు స్థలాన్ని కేటాయించారని ఆ స్థలంలో గిరిజనులు రెండు గదులతో కూడిన ఇల్లును అప్పులు చేసి నిర్మాణం చేసుకున్నారన్నారు. అయినప్పటికీ అధికారులు సదరు ఇల్లు కు పట్టాలు ఇవ్వక పోవడంతో హౌసింగ్ స్కీమ్ వర్తించక జీలుగు లోవ గ్రామంలోనే ఇంకా నివాసం ఉంటున్నారన్నారు. కనీస సౌకర్యాలు లేక ఇటీవల సీదిరి వెంకట రావు,(50) కొర్రా బాబురావు (45) తదితరులు తీవ్ర అనారోగ్యం తో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ కు మాత్రం ఆదివాసీ లకు అన్ని సౌకర్యాలు కల్పించామని నివేదికలు పంపారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హక్కుల కమిషన్ ఆదేశాలను అమలు చేయాలని గోవిందరావు, బాలరాజు డిమాండ్ చేశారు.



కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట లో వాసవి, వనిత క్లబ్ వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ శంకర్ ఫౌండేషన్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరంలో సుమారు 103 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించా మని, 50 మందికి కంటి శస్త్ర చికిత్స లు అవసరమని గుర్తించామన్నారు. మరో ఆరుగురు రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు చేస్తామన్నారు. వీరిని విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి ఆప్తాలమిక్ అధికారి ఆర్ సురేష్, మాజీ ఉప సర్పంచ్ కె.గున్నాజీ, వాసవి, వనితా క్లబ్ సభ్యులు చిన వాసు, పి.అశోక్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి -రావికమతం:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును చోడవరం శాసనసభ్యులు కేఎస్ ఎంఎస్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు రాజానకొండ నాయుడు, బంటు శ్రీను పాలకొల్లులో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి -రోలుగుంట:సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నామని నర్సీపట్నం ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. డివిజన్ పరిధిలో పెదబొడ్డేపల్లి, రోలుగుంట మండలం పెదపేట, గుర్రాలపాలెం, కొంతలం గ్రామాలను ఏ కేటగిరిలో చేర్చామన్నారు. రెండవ కేటగిరిలో వేములపూడి, మెట్టపాలెం, అప్పన్నదొరపాలెం, గిడుతూరు, పైడిపాల గ్రామాలను చేర్చామన్నారు. గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.



చదువుతున్న విద్యార్థులు

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి -అనకాపల్లిదెస్క్:గొలుగొండ శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి రాజుబాబు విద్యార్థులకు పుస్తకాలు చదివించారు. అనంతరం నీతి కథలు చదివించి వాటిలోని అర్థాన్ని వివరించారు.

కుక్కలతో భయం భయం

కాటు వేస్తుండటంతో గాయాలపాలవుతున్న గ్రామస్తులు



సంచరిస్తున్న కుక్కలు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని అమలాపురం పంచాయతీ మూలపర్ర గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ దారిన పోయే వారిపై దాడులు చేయడంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా పాదచారులు రాకపోకలు సాగించేందుకు హడలి పోతున్నారు. సూరకాసులు రమణ కు చెందిన పెంపుడు గొర్రె పోతుపై కుక్కలు దాడి చేసి హత మార్చాయి. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో జనం భయాందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు సూరకాసులు గోవింద్ మాట్లాడుతూ, అధికారులు స్పందించి కుక్కలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

బాలుడిపై కుక్కల దాడి

ప్రజాశక్తి- మాడుగుల:మండల కేంద్రమైన మాడుగుల జగన్న చావిడిలో శనివారం రాత్రి ఆరుబైట మంచపై నిద్రిస్తున్న ఎద్దల రితీస్ అనే బాలుపై కుక్కలు దాడి చేసాయి. ఈ దాడిలో బాలుడికి గాయాలయ్యాయి. కేజేపురం గ్రామంలో ఆదివారం ఉదయం అదే గ్రామానికి చెందిన యల్లపు రాము, పిల్లా జ్ఞానేశ్వర్, ప్రణీత ఇంటి నుంచి షాప్ కు వస్తుండగా మార్గం మధ్యలో కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఇరువురిని కేజేపురం పీహెచ్సీకి తరలించి చికిత్స చేయించారు. పంచాయతీ అధికారులు కుక్కలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.



గాయపడిన బాలుడు

తాగునీటి బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి -రావికమతం: మండలంలో చిన్నపాచిల గ్రామంలో ఎంపిటీసీ నిధులతో మూడు చేతి బోర్లను ఎంపిటీసీ ముచ్చకర్ల గంగాభవాని, సర్పంచు కోమటి శంకర్రావు, రామలక్ష్మలు ఆదివారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, ఎండాకాలం దృష్ట్యా మంచినీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో మూడు చేతి బోర్లను వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు ఆధాడ రాజారావు, టిడిపి నాయకులు కోన నాయుడు బాబు, ముచ్చకర్ల సూరిబాబు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న నేతలు

ముగిసిన అంగన్వాడీల శిక్షణ

ప్రజాశక్తి- వడ్డాది : విజయరామరాజుపేట హైస్కూల్, రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో సిడిపిఒ ఎస్. పుష్పదేవి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మూడు రోజుల శిక్షణ ముగిసింది. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్ సంతోషి, రత్నం, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

సాయిబాబా ఆలయానికి రూ. 50 వేల విరాళం

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలో ఎం.కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సాయిబాబు ఆలయ నిర్మాణంకు అదే గ్రామానికి చెందిన గుమ్మాల నాయుడు, లక్ష్మి దంపతులు రూ.50 వేల నగదును సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు చేతుల మీదిగా నిర్వాహకులకు అందజేశారు. ఆలయం నిర్మాణం త్వరితగతిన పూర్తి కావడానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విరాళాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల చిట్టిబాబు, మాజీ కోపరేటివ్ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.





బాధితులకు చెక్కును అందజేస్తున్న అనిత

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -నక్కపల్లి:పాయకరావుపేట నియోజక వర్గంలో బాధితులకు హోం మంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేదలకు వైద్య సాయంగా మంత్రి ఈ చెక్కులను అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ఎన్డీయే కూటమి పాలన అందిస్తుందని హోం మంత్రి అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

నూకాలమ్మకు జలాభిషేకం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని వేంపాడు లో ఆదివారం నూకాలమ్మవారికి మహిళలు జలాభిషేకం చేశారు. ఈనెల 28న కొత్త అమావాస్య జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళ ల కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. నూకాలమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పలు చోట్ల ఉల్లాస్ పరీక్షలు

ప్రజాశక్తి-అనకాపల్లి:వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన ఉల్లాస్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు నోడల్ అధికారి డి చిన్నికృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 15 నుంచి 50 సంవత్సరాల వయసుగల నిరక్షరాస్యులను గత నాలుగు నెలలుగా ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాల్లో చదువు నేర్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో 1105 పరీక్ష కేంద్రాల్లో 11 వేల 900 మందికి 11 వేల 518 మంది ఈ పరీక్ష రాయడం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఉత్తీర్ణత ధ్రువ పత్రం ఎన్ ఐ ఓ ఎస్ ద్వారా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

అనకాపల్లి మండలం తుంపాల ఉల్లాస్ పరీక్ష కేంద్రం అంగవాడి సెంటర్‌లో పరీక్షలను ఎంపీడీఓ



బుచ్చయ్యపేటలో పరీక్షలు రాస్తున్న మహిళలు

నరసింహమూర్తి, ఎపిఎం కె.కొండమ్మ, వయోజన విద్య ఎడి డి.చిన్నికృష్ణ పరిశీలించారు.

నక్కపల్లి:మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పరీక్షలను ఎంపీడీవో డి సీతారామరాజు, వెలుగు ఏపిఎం శ్రీనివాస్ తనిఖీ చేశారు. మండలంలోని ప్రతి పంచాయతీ గ్రామంలో 10 మంది నిరక్షరాస్యులను గుర్తించి, వాలంటీర్ టీచర్ ద్వారా మూడు నెలలపాటు 580 మందికి చదువు నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వెలుగు సిసి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట :మండలంలో గల పలు గ్రామాల్లో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా సంఘాల సభ్యులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మహిళా సభ్యులు 510 మంది హాజరు కావలసి ఉండగా 493 మంది హాజరయ్యారని 40 కేంద్రాల్లో పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు ఏపీఎం రాజబాబు తెలిపారు.

సబ్బవరం:మండలంలోని 49 గ్రామ సంఘాలలో 41 అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలో 490 మహిళలకు గాను 467 మంది సభ్యులకు పరీక్ష నిర్వహించినట్లు వెలుగు ఎపిఎం సి హెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పరీక్షలను ఎంపీడీఓ పి.పద్మజ, ఎం ఈ ఓ -2 రవీంద్ర బాబు పరిశీలించారు.

నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షల్లో

ఆదర్శ పాఠశాల విద్యార్థిని కీర్తన ప్రతిభ



ప్రజాశక్తి -రావికమతం:నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షా ఫలితాలలో రావికమతం మండలం మరుపాక ఆదర్శ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. పాఠశాల ప్రిన్సిపాల్ కే.సత్య సునీల్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, పాఠశాల చైర్మన్ కాశెట్టి రాజు తదితరులు ఆమెను అభినందించారు. మరుపాక ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కాసెట్టి కీర్తన ఫిబ్రవరి 24న జరిగిన పరీక్షలు రాసింది. ఈ పరీక్షలలో కీర్తన రాష్ట్రంలో రెండవ స్థానం దక్కించుకుంది. దీంతో ఆమెకు జూన్ నెలలో ప్రతిభా పురస్కారం అందించనున్నట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రతినిధి అనిల్ కుమార్ దివేది తెలిపారు.

రెల్లిలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:రెల్లి సామాజిక వర్గానికి ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్‌లో ఐదు శాతం కల్పించే వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతంగా చేయాలని అనకాపల్లి జిల్లా రెల్లి సంఘం అధ్యక్షుడు ఎర్రంశెట్టి అప్పన్నబాబు పిలుపునిచ్చారు. ఆదివారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో విలేకరులతో మాట్లాడుతూ, రెల్లి కులస్తులు ఐక్యతగా ఐదు శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఎవరెన్ని కుట్రలు చేసినా ఐక్యంగా పోరాడాలని హితువు పలికారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం తమ సమస్యపై అసెంబ్లీలో మాట్లాడటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు శ్రీను, ఎల్లపు లోవరాజు, ముత్యాల చిన్నబ్బాయి, ఎర్రంశెట్టి కుమార్, శివ, ఎర్రంశెట్టి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

- విజేతగా నిలిచిన రాజయ్యపేట జట్టు - రన్నర్స్‌గా పాయకరావుపేట



విజేత జట్టుతో హోం మంత్రి అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి:ఈనెల 24 సోమవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత జన్మదినం సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో రాజయ్యపేట నూకతాత టీమ్ విన్నర్ గా, పాయకరావుపేట క్రికెట్ లవర్స్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. 12 రోజులుగా జరిగిన ఈ క్రికెట్ టోర్నీలో 50 జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. పాయకరావుపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు 750 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి యాభై వేల రూపాయల నగదును సోమవారం హెూం మంత్రి అనిత చేతుల మీదగా విజేతలు అందుకోనున్నారు. బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ బూషన్, బెస్ట్ బౌలర్-పైడిరాజు అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కూడా పైడిరాజు కైవసం చేసుకున్నారు. ఫైనల్ మ్యాచ్ ను ఆదివారం హెూం మంత్రి అనిత వీక్షించారు.విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.క్రికెట్ గ్రౌండ్‌లో బ్యాటింగ్ చేసి సందడి చేసారు.

హోం మంత్రి అనిత జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి -నక్కపల్లి:రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలను ఈనెల 24న సోమవారం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. మండలంలోని క్రిష్ టౌన్ షిప్ హెూంమంత్రి అనిత స్వగృహం నందు జన్మదిన వేడుకలు నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

సామాజిక కార్యకర్త మీద దాడిపై

ఎంపీ సీఎం రమేష్ స్పందించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తల డిమాండ్



హాజరైన అఖిలపక్ష పార్టీల, సంఘాల నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:సామాజిక కార్యకర్త శివనారాయణరాజుపై జరిగిన దాడి మీద అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ స్పందించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు తెలిపారు.దాడి చేసిన వారు ఎంపీ సీఎం రమేష్‌పై ఆరోపణలు చేస్తావా అని దాడి చేశారని ఎంపీ తనకు తెలుసో తెలియదో అనే విషయాన్ని స్పష్టం చేయాలన్నారు. పట్టణంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన గురవయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ఇలాంటి చర్యలు చాలా సిగ్గుచేటని వెంటనే ఎంపీ సీఎం రమేష్ స్పందించాలని డిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ నర్సీపట్నం ఇన్‌చార్జ్ బొట్ట నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి దాడులను చేయించడం మంచి సంస్కృతి కాదని, ప్రశాంతమైన నర్సీపట్నం ప్రాంతంలో ఇలాంటి దాడులు చేయించడం ద్వారా సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారో ఎంపీ తెలియజేయాలని డిమాండ్ చేశారు. రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకులపై జరుగుతున్నటువంటి ఇలాంటి దాడులను ఖండించకపోతే ఇదే సంస్కృతి అన్ని చోట్లా జరుగుతుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకులు వెలగ జగన్నాథం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు దురదృష్టకరమని పిరికిపంద చర్యలని ఈ విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. బిజెపి పెద్దలతో ఈ విషయం చర్చించి తగిన పరిష్కారం జరిగే లాగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ట్యాక్స్ పెయిర్స్ అసోసియేషన్ నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ. ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితుల్లో కలిసికట్టుగా ఎదుర్కోవాలని, పోలీసులు, ఎంపీ సరిగా స్పందించలేని పరిస్థితుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సమన్వయకర్తగా స్వేరో నెట్వర్క్ రాష్ట్ర కన్వీనర్ ఎం.చిట్టయ్య వ్యవహరించారు. అనంతరం వ్యక్తులు బాధితుడు శివ నారాయణరాజుతో వెళ్లి డిఎస్పి శ్రీనివాసరావును కలిశారు. ఈ కేసులో దోషులను పట్టుకొని శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు సూర్యప్రభ, లగుడు గౌరీ, న్యాయవాది బైపురెడ్డి భద్రాచలం, స్వేరో నాయకులు ప్రకాశరావు, ఏఐవైఎఫ్ నాయకులు రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫణీంద్ర, యుటిఎఫ్ నాయకులు గాయత్రి, సాంబమూర్తి బహుజన ఐక్యవేదిక నర్సీపట్నం కన్వీనర్ దేవుడు, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కె మోహన్, కాంగ్రెస్ పార్టీ నుండి కచాల చిన్నబాబు, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ కనకరాజు, క్షత్రియ పరిషత్ నాయకులు అరవింద్ కుమార్ రాజు పాల్గొన్నారు.

మానసిక వైద్యులు నిహాల్‌కు అరుదైన అవకాశం



ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖకు చెందిన యువ మానసిక వైద్యులు డాక్టర్ నిహాల్‌కు అరుదైన అవకాశం లభించింది. హాంకాంగ్‌లో మానసిక వైద్య సంఘం జూన్ 27 నుంచి 29 వరకూ నిర్వహించే అంతర్జాతీయ కాంగ్రెస్‌లో పాల్గొనవలసిందిగా ఆయనకు ఆహ్వానం అందింది. ప్రపంచ దేశాల నుంచి నిష్టాతులైన మానసిక పరిశోధన నిపుణులు పాల్గొనే ఈ సదస్సులో డాక్టర్ నిహాల్ తన పరిశోధనల సారాంశాన్ని చర్చిస్తారు. ఎంవిపి కాలనీలోని కౌసల్య కౌన్సిలింగ్ సెంటర్‌లో మానసిక వైద్యునిగా, గాయత్రి వైద్య కళాశాలలో సహ ఆచార్యునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ నిహాల్ పలు పురస్కారాలు అందుకున్నారు. 2023లో బ్యాంకాక్‌లో జరిగిన మానసిక వైద్య ప్రపంచ మహాసభల్లో ఉత్తమ యువ మానసిక వైద్యునిగా భారతదేశం నుంచి పాల్గొన్నారు. ఆసియా పసిఫిక్ మానసిక వైద్య సదస్సులలోనూ తన పరిశోధనలను సమర్పించారు. మద్యం వల్ల మెదడు, నాడీ మండల వ్యవస్థపై కలిగే దుష్ఫలితాలు, వాటి నివారణా మార్గాలు, నూతన విధానాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు డాక్టర్ నిహాల్ తెలిపారు.